**2024(1)THCR**

**తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానము హైదరాబాద్.**

**గౌరవనీయ న్యాయమూర్తి కె. సురేందర్**

**క్రిమినల్ పిటిషన్ నెం.5435/2018**

**తీర్పు తేదీ 09-01-2024**

**డి. బాలమణి మరియు ఇంకొకరు**

**వర్సెస్**

**పిటిషనర్ ల తరపున** :శ్రీ వి. ఉమాపతి శర్మ

**ప్రతివాదుల తరపున** :మొదటి ప్రతివాది తరపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్,

రెండవ ప్రతివాది తరపున శ్రీ ఎన్.ఎం. ఎం. మూర్తి

**ఉత్తర్వు:**

1. ఈ కేసులోని రెండో ప్రతివాది ప్రైవేటు ఫిర్యాదు దాఖలు చేయగా, దానిని దర్యాప్తు నిమిత్తం కోర్టు వారు పోలీసులకు అప్పగించారు. తేదీ 02.01.2016న అందిన ఫిర్యాదు మేరకు ఐ పిసి సెక్షన్ 406, 415, 418, 420లతో పాటు 120-B కింద పోలీసువారు కేసు నమోదు చేశారు.

2. 2వ ప్రతివాది/L.W.1 అభియోగం ఏమిటంటే, 1997వ సంవత్సరము నుండి A2 భోజనం ఏర్పాటు చేసే వృత్తి గల వారుగా (Professional caterer) ఫిర్యాదుదారుడికి బాగా పరిచయస్తుడు, అతని ద్వారా ఫిర్యాదుదారు, A1కి పరిచయం అయ్యాడు. ఎల్లారెడ్డిగూడ లో 542 చదరపు అడుగుల విస్తీర్ణం గల ప్లాట్ నెం.30 మరియు 31లలో బహిరంగ స్థలాన్ని A1 యొక్క భర్త విక్రయించాలని భావిస్తున్నట్లుగా 2వ ప్రతివాదికి A1 ద్వారా తెలిసింది. ఆ ప్రకారం, అతను ఆస్తి తాకట్టులో ఉన్నది లేనిది తెలియజేసే ధ్రువపత్రమును సేకరించి పైన పేర్కొన్న ఆస్తిని రూ. 1,22,000/- కు విక్రయించే ఒప్పందం కుదుర్చుకోవడమైనది. అందుకు గాను L.W.1 రూ.10,000/-నగదు రూపంలో మరియు రూ.25,000/-ల చెక్కు రూపేణ A4 మరియు A2 లకు ఇవ్వడమైనది. తరువాత, అతను వేర్వేరు తేదీలలో మిగులు అమ్మకపు పైకాన్ని కూడా చెల్లించి, రసీదులను పొందినారు. A1 మరియు A2 లు విక్రయ దస్తావేజు ను వ్రాసిచ్చేందుకు ఎప్పుడూ

రాలేదు. A2 యొక్క కుటుంబం తమ స్వస్థలానికి వెళ్లిపోయినట్లు L.W.1 కు తెలిసింది. తరువాత A1యొక్క భర్త ఇప్పటికే తాను తీసుకున్న అమ్మకపు మొత్తాన్ని వ్యక్తిగతంగా తిరిగి చెల్లిస్తానని L.W.1 ను అభ్యర్థించాడు కాని వారు ఆరు సంవత్సరాలు గడిచినప్పటికీ అలా చేయలేదు. L.W.1 కు అనుకూలంగా రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు ను కూడా వ్రాసి ఇవ్వలేదు . L.W.1 నేరేడ్ మెట్ పోలీసులకు ఫిర్యాదు చేసినప్పుడు , A1 యొక్క భర్త విక్రయ దస్తావేజు రిజిస్టర్డ్ చేస్తానని వాగ్దానం చేశాడు. కానీ ఫిర్యాదుతో పాటు మునుపటి లావాదేవీల వివరాలు తెలిసినప్పటికి ఆ స్థలం A4 పేరిట రిజిస్టర్ చేయబ డింది. L.W.1 మరియు A2 మధ్య ఒక సివిల్ దావా కూడా పెండింగ్ లో ఉంది మరియు అతను A1 నుండి A4ల పై పోలీసులకు L.W.1 ఫిర్యాదు చేయడమైనది. పోలీసులు L.W.1 ను విచారించి, సాక్ష్యాధారాలు సరిగా లేనందున, తుది నివేదికను దాఖలు చేశారు.

3. సాక్ష్యాధారాలు లేనందున కేసును మూసివేసినట్లు పోలీసుల నుండి నోటీసు వచ్చిన తరువాత, 2వ ప్రతివాది దాఖలు చేసిన నిరసన పిటిషన్ ను మెజిస్ట్రేట్ పరిశీలనార్థం తీసుకున్నారు. విచారణ లో భాగంగా, కేసు యొక్క అంశాలను గురించి, 2వ ప్రతివాది వాంగ్మూలం ఇచ్చి Exs.P1 నుంచి P32 వరకు మార్క్ చేశాడు. గౌరవ న్యాయమూర్తి వివరణలను నమోదు చేసి, తేదీ 25.11.2017 ఆర్డర్ ద్వారా ఈ కేసులోని పిటిషనర్లతో పాటు మరో ఇద్దరికి సమన్లు జారీ చేయాలని ఆదేశించారు.

4. గౌరవ న్యాయమూర్తి వాస్తవాలను పరిగణనలోకి తీసుకోకుండా యాంత్రికంగా సమన్లు జారీ చేశారని, పిటిషనర్ల తరపున హాజరైన న్యాయవాది తన వాదనలు వినిపించారు. దాదాపు 16 సంవత్సరాల ఆలస్యంతో ఫిర్యాదు దాఖలు చేయబడింది. నిర్దిష్ట అమలు కోసం 2 వ ప్రతివాది దాఖలు చేసిన సివిల్ దావా O.S.No.409/2006లో అతనికి ( 2 వ ప్రతివాదికి) అనుకూలంగా తీర్పు ఇవ్వబడింది. అయితే 1వ పిటిషనర్ దాఖలు చేసిన అప్పీలులో , అతనికి అనుకూలంగా జిల్లా జడ్జి గారు డిక్రీని రద్దు చేసినారు.

5. మరోవైపు, ప్రతివాదుల వాదన ప్రకారం , 2వ ప్రతివాది నుంచి డబ్బులు తీసుకున్న పిటిషనర్లు భూమిని రిజిస్ట్రేషన్ చేయడంలో విఫలమయ్యారని రెండవ ప్రతివాదిని మోసం చేయడానికి, ఆ భూమిని A4కు బదిలీ చేశారని, దర్యాప్తు సమయంలో పోలీసు అధికారి పై పలుకుబడి వలన ఫిర్యాదును ముగించారు. అయితే గౌరవ మెజిస్ట్రేటు గారు నేరాలకు సంబంధించిన సరియైన కారణాలు చెప్పి కేసును పరిగణలోనికి తీసుకొని పిటిషనర్లపై నేర ఆరోపణలను విచారణ నిర్వివాదంగా ఆదేశించినారు.

6. ఈ లావాదేవీలు 1998వ సంవత్సరానికి సంబంధించినవి. రెండవ ప్రతివాది నిర్దిష్ట అమలు(specific performance) కోసం 2006వ సంవత్సరంలో దావాను ఎంచుకున్నాడు. 2వ ప్రతివాదికి అనుకూలంగా అమ్మకపు పత్రం వ్రాయించునట్లు గౌరవ సీనియర్ సివిల్ జడ్జ్ 11.09.2008 నాటి తన తీర్పు ద్వారా 1వ పిటిషనర్ ను ఆదేశించడమైనది. అయితే 2వ ప్రతివాది అమ్మకపు ఒప్పందాన్ని చేసినాడు అని రుజువు చేసే విధంగా 2వ ప్రతివాది లేరని మరియు దావా వేయడంలో దాదాపు ఆరు సంవత్సరాల ఆలస్యం జరిగిందనే కారణాలు జిల్లా న్యాయస్థానము తేదీ 11.04.2012న (11.09.2008 నాటి తీర్పు కొట్టివేస్తూ) తీర్పును ఇవ్వడమైనది. 2వ ప్రతివాది విచారణ న్యాయస్థానం ముందు జరిగిన లావాదేవీలను రుజువు చేయడంలో విఫలమయ్యాడు మరియు అమ్మకపు నిమిత్తం చేసిన చెల్లింపు సరైనదని తన వాదనను రుజువు చేయడంలో ను విఫలమయ్యాడు.

7. సివిల్ కోర్టు అమ్మకపు లావాదేవీకి సంబంధించి 1వ పిటిషనర్ మరియు 2వ ప్రతివాది మధ్య జరిగిన లావాదేవీలను పరిగణనలోకి తీసుకుంది మరియు తదనుగుణంగా వివాదాంశాలు రూపొందించింది. మొదటి పిటిషనర్, రెండవ ప్రతివాదికి అనుకూలంగా అమ్మకపు ఒప్పుదల పత్రాన్ని అమలుపరచవలసి ఉందని ట్రయల్ కోర్టు తీర్పు అయినప్పటికి, గౌరవ సీనియర్ మెజిస్ట్రేట్ జారీ చేసిన ఆదేశాన్ని, అప్పీలులో గౌరవ జిల్లా జడ్జి కోర్టు కొట్టివేయడమైనది. కానీ ఆ వివాదం ఇంకా ఈ న్యాయస్థానములో పెండింగ్ లో ఉంది. అయితే, 1వ పిటిషనర్ కు ప్లాట్ ను రిజిస్టర్ నమోదు చేయమని కోర్టు నుంచి ఆదేశించడానికి , 2వ ప్రతివాది అర్హుడు కాదని జిల్లా కోర్టు తీర్పు ఇచ్చినప్పుడు, మోసం లేదా నేరపూరిత (చీటింగ్ లేదా క్రిమినల్ ) దుర్వినియోగం అనే నేరాన్ని ప్రాథమికంగా మెజిస్ట్రేట్ గుర్తించడంలో తప్పు చేశారు.

8. పార్టీల మధ్య జరిగినట్లు కేసు విషయాలను వివరించడం మినహా తేదీ 25.11.2017 నాటి మెజిస్ట్రేట్ ఉత్తర్వులో, ఆ లావాదేవీలలో, మోసం లేదా నేరపూరిత దుర్వినియోగానికి సంబంధించిన ప్రాథమిక కేసును ఎలా నిర్ధారిస్తాయో పేర్కొనలేదు. ఈ లావాదేవీ 1997 వ సంవత్సరానికి సంబంధించినది కావడం మరియు సివిల్ కోర్టు కు ముందు రెండో ప్రతివాది క్రిమినల్ కోర్టుని సంప్రదించిన విషయాన్ని మెజిస్ట్రేట్ పరిగణనలోకి తీసుకోలేదు. వత్తిడి ద్వారా రాజీ/పరిష్కారం కొరకు నేరపూరిత ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.

9. క్రిమినల్ కేసులో సమన్లు జారీ చేయడం ముఖ్యమైన అంశం. అమ్మకానికి సంబంధించిన ప్రతి లావాదేవీ కొనుగోలుదారుడికి అనుకూలంగా నమోదు చేయకపోతే, అది నేరపూరిత(క్రిమినల్)

నేరం కాదు. మొదటి పిటిషనర్ దాఖలు చేసిన అప్పీల్లో కేసు వాస్తవాలను పరిగణనలోకి తీసుకున్న జిల్లా కోర్టు, రెండవ ప్రతివాది పేరిట ప్లాట్లను రిజిస్టర్ చేయమని ట్రయల్ కోర్టు ఇచ్చిన ఆదేశాలు తప్పు అని జిల్లా కోర్టు తీర్పు ఇచ్చినది. మొదటి పిటిషనర్, రెండవ ప్రతివాది పేరిట ప్లాట్ ను రిజిస్టర్ చేయాల్సిన అవసరం లేదని అప్పిలేట్ కోర్టు గుర్తించినప్పుడు , అదే అమ్మకపు లావాదేవీకి సంబంధించి మోసం చేసిన నేరానికి క్రిమినల్ విచారణను ఎదుర్కోవాలని పిటిషనర్లన కు తెలపడంలో మేజిస్ట్రేట్ తప్పు చేశారు.

10. ఈ లావాదేవీ పూర్తిగా సివిల్ స్వభావం కలిగి ఉంది. సివిల్ కోర్టులో విఫలం కావడంతో , అమ్మకపు లావాదేవీ జరిగిన దాదాపు 18 సంవత్సరాల తరువాత క్రిమినల్ ఫిర్యాదు దాఖలు చేయబడింది, అట్టి దానిని అనుమతించలేము.

11. మోసం యొక్క నేరాన్ని నమోదు చేయడానికి , ఆ వ్యక్తి చేసిన చర్య మోసపూరితమైన చర్యయై ఉండాలి. ఆ చర్యతో మోసపోయిన వ్యక్తి ఆస్తిని వదులుకొని ఉండాలి. ప్రస్తుత ఫిర్యాదులో అలాంటి ఆరోపణలేవీ లేవు. మొదటి పిటిషనర్ ప్లాట్ యజమాని అని, దానిని విక్రయించాలని నిర్ణయించుకున్నారనేది నిర్వివాదం . అయితే, వివిధ కారణాల వల్ల అమ్మకపు లావాదేవీని పూర్తి చేయలేకపోయారు. ప్రస్తుత పరిస్థితులలో, లావాదేవీ ప్రారంభమైనప్పటి నుండి 2వ ప్రతివాదిని మోసం చేయాలనే ఉద్దేశం పిటిషనర్లకు ఉందని చెప్పలేము. ఇంకా, ప్రస్తుత పరిస్థితులలో నేరపూరిత దుర్వినియోగం అనే విషయము తలెత్తదు. తదనుగుణంగా, పిటిషనర్లు వారి కేసును నిరూపించారు మరియు వారిపై విచారణలు రద్దు చేయబడ్డాయి.

12. ఫలితంగా, మల్కాజిగిరిలోని XX మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ , సైబరాబాద్ కోర్టులోని C.C.No.742/2017లో పిటిషనర్లు/ A1 & A4 లపై విచారణలు (ప్రొసీడింగ్స్) రద్దు చేయబడ్డాయి.

13. క్రిమినల్ పిటిషన్ అనుమతించబడింది.